పీఏలు ఉండరు.. నేరుగా కలవచ్చు



మిట్టమీదుపల్లిలో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్.దీపిక



వృద్ధురాలిని ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

- కష్టమొస్తే అండగా ఉంటానన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

హిందూపురం: 'ఒక్క అవకావం ఇవ్వండి.. పురాన్ని అభివృద్ధి చేసిచూపుతా.. స్థానికంగా మీ కళ్ల ముందు ఉంటా. పీఏల పాలన ఉండదు.. నేరుగా మీరు ఎప్పుడు వచ్చినా మీ కష్టాలు తెలుసుకొని పరిష్కరిస్తా' అని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టీఎన్.దీపిక అన్నారు. బుధవారం హిందూపురం మండలం కిరికెర గ్రామపంచాయతీ పరిధిలోని వీవర్స్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, బసవనపల్లి, మిట్టమీదపల్లి, వినాయక నగర్, కిరికెర, సిరికల్చర్ కాలనీ, ఐటీఐ కాలనీ, అప్పలకుంట గ్రామాలలో అసెంబ్లీ అభ్యర్థి దీపిక వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, నాయకులతో కలసి ప్రచారం చేశారు. ప్రతి ఇంటివద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

40 ఏళ్లుగా టీడీపీ చేసిందేమీలేదు

హిందూపురం నియోజకవర్గంలో 40 ఏళ్లుగా టీడీపీ వాళ్లే ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నా ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక విమర్శించారు. అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతున్నా, ఇక్కడి ఎమ్మెల్యేలు చూట్టపుచూపుగా వచ్చి వెళ్తుండటంతో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ఒక్క అవకాశం ఇస్తే జిల్లా కేంద్రానికి మించిన అభివృద్ధి చేసి చూపుతామన్నారు. స్థానికంగా ఉన్నత విద్య అవకాశాలు, ఉపాధి, పరిశ్రమలు, ఇలా అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగమ్మ, వైస్ ఎంపీపీ రామాంజి, మండల కన్వీనర్ రాము, మూర్తి, నాయకులు పురుషోత్తంరెడ్డి, మూర్తి, చాందు, జేసీఎస్ కన్వీనర్ గిరి, సీఎస్‌పీ నాగరాజు, తిమ్మారెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం



మడకశిరలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తదితరులు

- చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిర/మడకశిరరూరల్: వైఎస్ జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం, దగ్గా అని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమన్నారు. బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మడకశిర పట్టణంలోని 13, 14 వార్డులతో పాటు మండలంలోని సీ కొడిగేపల్లి, కల్లుమర్రి, మణూరు పంచాయతీల్లోని గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎం అయితేనే ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. లేకపోతే సంక్షేమ పథకాలు అందక పేదలు నష్టపోవాల్సి ఉంటుందని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు అధికారం కోసం తప్పుడు హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. 2014 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ విస్మరించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు మరోసారి మాయమాటలతో ముందుకొస్తున్నారని చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటానని చెప్పారు. టీడీపీ అభ్యర్థి ఎంఎస్ రాజు నాన్‌లోకల్ అని... ఆయన వచ్చింది సేవ చేయడానికి కాదు దోచుకోవడానికే అని ఆరోపించారు. ప్రచార కార్యక్రమాల్లో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్ , మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, జిల్లా ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి, డైరెక్టర్ శాలిని, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి, రాష్ట్ర బీసీ, ఎస్సీ సెల్ సభ్యులు శ్రీరాములు, హనుమంతరాయప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి మంజనాథ్‌రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు హనుమంతరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్లు నాగేంద్రయాదవ్, తిమ్మప్ప, యాదవ సంఘం నాయుడు రాజేష్ , సర్పంచులు కవిత, రామలింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కల్లుమర్రిలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

ప్రచారంలో దూసుకెళ్తున్న వైఎస్సార్‌సీపీ



రొళ్ల మండలం రంగనపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం సభ్యులు



అగళి మండలం మధూడిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మడకశిర మండలం పత్తికుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మహిళా కార్యకర్తలు

మడకశిరరూరల్: ప్రచార పర్వంలో వైఎస్సార్‌సీపీ దూసుకెళ్తోంది. మండలంలోని వైబీహళ్లి పంచాయతీలోని గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మలను గెలిపించాలని మహిళా నాయకురాలు వైసీ నందన ఆధ్వర్యంలో ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచులు గీత, అంజినమ్మ, పుట్టమ్మ, జయపద్మ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

అగళి: మండల పరిధిలోని మధూడి, మధూడి గొళ్ళహట్టిలో బుధవారం సర్పంచ్ శివకుమార్, వైస్ ఎంపీపీ నిర్మలమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, ఎంపీపీ భర్త కామరాజు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండల పరిధిలోని చిట్నడకులో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ గగన, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోవైపు అమరాపురంలోని న్యూ అంబేడ్కర్ కాలనీలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మలను గెలిపించాలని కోరారు. ఎంపీటీసీలు నాగభూషణ, ధనుంజయ, మైలారప్ప, ఉప సర్పంచ్ సిద్ధేశ్వర తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: మండల పరిధిలోని మోత్కుపల్లిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అత్త మామ గోవిందరెడ్డి, రత్నమ్మలు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి దీపికను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ మారుతిరెడ్డి, కురుబ సుబ్బు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: మండలంలోని దొడ్డేరి పంచాయతీ పరిధిలోని రంగనపల్లి, వెంకటంపల్లి, పిల్లిగుండ్లగొల్లహట్టి తదితర గ్రామాల్లో ఎంపీపీ కవిత, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నేత్రావతి ఆధ్వర్యంలో పార్టీ మహిళ సభ్యులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.



అమరాపురం మండలం చిట్నడకు గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు



వైబీ హళ్లిలో ప్రచారం చేస్తున్న వైసీ నందన , ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిరరూరల్: మండల పరిధిలోని మణూరుకు చెందిన 15 కుటుంబాలు టీడీపీని వీడి బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వైఎస్ రవిశేఖర్ రెడ్డి, రంగేగౌడ్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో హరీష్, రామాంజి, రవి, మాజీ ఎంపీటీసీ సన్నప్ప, రామాంజప్ప, నరసింహమూర్తి, నరసింహ, అది, చిన్నప్ప, సనేష్, రామాంజినేయులు తదితరులున్నారు.

గుడిబండ: మండల కేంద్రానికి చెందిన టీడీపీ సీని యర్ నాయకుడు, లక్ష్మీ హోటల్ యజమాని లక్ష్మీ, గంగాధర్ బుధవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

అమరాపురం: మండంలోని హలుకూరులో టీడీపీ నుంచి పలువురు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మండలంలోని బసవనపల్లి, హలుకూరు గ్రామాలకు చెందిన 25 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి రాష్ట్ర వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



గుడిబండ: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్



అమరాపురం: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో హలుకూరు కాంతరాజు

ప్రచారం ముమ్మరం చేయండి



వేణురెడ్డి, కొండూరు వేణుగోపాల్‌రెడ్డిలను సన్మానిస్తున్న యువకులు

హిందూపురం: యువత ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం వద్ద కౌన్సిలర్ చిన్నమ్మ, నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో కిరికెర గ్రామ పంచాయతీ యువతతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: వైఎస్సార్‌సీపీ పాలనలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గస్థాయి నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో 17వ వార్డు కోటా ఏరియా, ఆటోనగర్ వాసులు నాయకులు ఫరూక్ ఆధ్వర్యంలో యువకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి వైఎస్సార్‌సీపీ గెలుపులో తాము భాగస్వాములు అవుతామని తెలియజేశారు.

హక్కులతో పాటే బాధ్యతలు



మాట్లాడుతున్న అదనపు జిల్లా న్యాయమూర్తి శైలజ



మడకశిర వైఎస్సార్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడిన అంగన్‌వాడీ కార్యకర్తలు, కార్మికులు

హిందూపురం అర్బన్: కార్మికులు హక్కులతో పాటే బాధ్యతలు గుర్తించినప్పుడే ఆ సంస్థ పురోభివృద్ధి సాధిస్తుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. బుధవారం కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడిగెనహళ్లి ఫ్రీకాట్‌మిల్ ఆవరణంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ఒక సంస్థ బాగుండాలంటే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని ఇందుకు సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులు వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎలాంటి ఖర్చు లేకుండా కోర్టు ద్వారా పరిష్కరించుకొనే అవకాశం ఉందన్నారు. లోక్ అదాలత్ విభాగంలో తమ సమస్యలను ఓ తెల్లకాగితంపై రాసి మాకు తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

హిందూపురం టౌన్/లేపాక్షి/మడకశిర రూరల్/పావగడ: హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో మేడేను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాలు జెండాలు ఎగురవేశారు. ర్యాలీలు నిర్వహించారు. అనంతరం నాయకులు మేడే ప్రాముఖ్యతను వివరించారు.

4 నుంచి ఉచిత బాస్కెట్‌బాల్ శిక్షణ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోని బాస్కెట్‌బాల్ సిమెంట్ కోర్టులో ఈనెల 4 నుంచి ఉచిత బాస్కెట్‌బాల్ వేసవి శిక్షణ ఇవ్వనున్నట్లు ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9030944717, 939170032 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నగదు, బంగారు చోరీ

సోమందేపల్లి: మండల కేంద్రంలోని నక్కలగుట్ట కాలనీలో గాజుల కృష్ణా ఇంట్లో బుధవారం దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు తాళాలు పగలగొట్టి బీరువాలోని రూ.10 వేలు నగదు రూ.55 వేలు విలువగల బంగారు నగలు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

క్లుప్తంగా

సీఎం జగన్ సభను విజయవంతం చేయాలి



నాయకులతో సమావేశమైన ఎంపీపీ పురుషోత్తమరెడ్డి

చిలమత్తూరు: సీఎం వైఎస్ జగన్ ఈనెల 4న హిందూపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న నేపథ్యంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ పురుషోత్తమరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కన్వీనర్ రాజారెడ్డితో కలిసి అందుబాటులో ఉన్న నాయకులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.

నేడు ఎన్నికల ప్రచారం

లేపాక్షి: మండల కేంద్రంలో గురువారం వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని మండల కన్వీనర్ నారాయణ స్వామి తెలిపారు. బీఆర్.అంబేడ్కర్ విగ్రహం నుంచి ఎగువపేట వరకూ రోడ్‌షో జరుగుతుందన్నారు.

అగళి: మండల పరిధిలోని ఆర్‌జీ పల్లి, కోడిపల్లి పంచాయతీల్లో గురువారం ఉదయం 9 గంటల నుంచి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టుడియో శ్రీనివాస్ తెలిపారు.

నేటి నుంచి ఉచిత ఫుట్‌బాల్ శిక్షణ

మడకశిరరూరల్: మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆర్డీటీ సహకారంతో ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి ఉదయం, సాయంత్రం వేసవి ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు నవీద్, బాలాజీ తెలిపారు. ఆస్తకి గల క్రీడకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి



మృతు ప్రసాద్ (ఫైల్)

తలుపుల: రెడ్డెంవారిపల్లిలో ఆత్మహత్యకు యతి న్నంచిన రైతు అనంతపురంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాల మేరకు..గ్రామానికి చెందిన వై.ప్రసాద్ (36) తనకున్న ఆరెకరాల్లో టమాట, వేరుశనగ నాలుగేళ్ల నుంచి సాగు చేసేవాడు. ఇందుకోసం రూ.25 లక్షల దాకా అప్పులు చేశాడు. రుణదాతల ఒత్తిళ్లు తాళలేక హైదరాబాద్‌కు వలసవెళ్లాడు. ఇటీవల గ్రామానికి వచాడు. ఈక్రమంలో సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు కదిరికి తర్వాత అనంతపురం తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఉష, ఇద్దరు పిల్లలున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పూల శ్రీనివాసులురెడ్డి ప్రసాద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి ఉన్నారు.

కళాశాలగా అప్‌గ్రేడ్



రొళ్ల: మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలను కళాశాలగా మారుస్తూ (అప్‌గ్రేడ్) చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల విద్యాధికారి శ్రీధర్ తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి రొళ్ల కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ గ్రూపుల్లో చేరేందుకు అప్షన్ ఫారం తీసుకునేలా చూడాలన్నారు.

వలంటీర్ల రాజీనామా

చిలమత్తూరు: మండలంలోని చిలమత్తూరు-1 సచివాలయ పరిధిలోని వలంటీర్లు గౌస్మతుల్లా, తస్సీర్, సెమీవుల్లా బుధవారం ఎంపీడీఓ రామ్ కుమార్‌ను రాజీనామాలను అందించారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పావగడ: పట్టణంలోని ప్రసిద్ధి చెందిన నల్లరాళ్ళ గంగమ్మదేవి, సప్త మాతృ మూర్తులు అక్కమ్మ గార్ల దేవాలయంలో బుధవారం బెళ్ళార్తి (చేతి వేళ్ళ హారతులు) కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

కంటి చికిత్స శిబిరానికి స్పందన

పావగడ: పట్టణంలోని రోటరీ క్లబ్‌లో స్థానిక హెల్ప్ సొసైటీ, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి, ఆరోగ్య సంక్షేమశాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరానికి స్పందన లభించింది. సుమారు వంద మంది కంటి రోగులకు పరీక్షలు చేసి 45 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

రొళ్ల: మండల పరిధిలోని పిల్లిగుండ్ల చెక్‌పోస్టు గుండా కర్ణాటక రాష్ట్రం మధుగిరికి చెందిన వెంకటాచలం అనే వ్యక్తి దగ్గర 8 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు.

కౌన్సిలర్‌గా రాజీనామా చేయాలి

హిందూపురం: పార్టీలో ఉండి ప్రయోజనాలు పొంది ఇప్పుడు పార్టీకి వెన్ను పోటు పొడిచే వాళ్లు ఉన్నా ఒక్కటే లేకున్నా ఒక్కటే అని కౌన్సిలర్ మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ రామమూర్తి, ఎస్సీ సెల్ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు నవీన్, చంద్ర అన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల వైఎస్సార్‌సీపీని వదిలి టీడీపీలోకి వెళ్లిన కౌన్సిలర్ నాగేంద్రమ్మను ఉద్దేశించి మాట్లాడారు. కౌన్సిలర్‌గా రాజీనామా చేయకుండా పార్టీ మారడం సరికాదన్నారు. వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.